## ః సుందరకాండ పఠనం – శ్రీ అన్నమాచార్య సంకీర్తన – 24.12.2020 ః

**01.** పల్లవి : దీనరక్షకుడఖిల వినుతుడు దేవదేవుడు రాముడు ।<br>
జానకీపతి కొలువుడీ సమర విజయుడు రాముడు ॥ ॥ దీన ॥

**02.** చరణం : హరుని తారక బ్రహ్మ మంత్రమై యమరిన యర్థము రాముడు ।<br>
సురలగాచి యసురుల నడచిన సూర్యకులజుడు రాముడు ।<br>
సరయునందును ముక్తి చూరలు జనుల కొసగెను రాముడు ।<br>
హరియె యాతడు హరి విరించుల కాదిపురుషుడు రాముడు ॥ ॥ దీన ॥

**03.** చరణం : మునులరుషులకు నభయ మొసగిన మూలమూరితి రాముడు ।<br>
మనసులోపల పరమయోగులు మరుగు తేజము రాముడు ।<br>
పనిచి మీదటి బ్రహ్మ పట్టము బంటు కొసగెను రాముడు ।<br>
మనుజ వేషముతోడ నగజకు మంత్రమాయను రాముడు ॥ ॥ దీన ॥

**04.** చరణం : బలిమి మించిన దైవికముతో భక్త సులభుడు రాముడు ।<br>
నిలిచి తనసరిలేని వేలుపు నిగమవంద్యుడు రాముడు ।<br>
మెలుపు శ్రీ వేంకటగిరీంద్రము మీది దేవుడు రాముడు ।<br>
వెలసె వావిలిపాటిలోపలి వీర విజయుడు రాముడు ॥ ॥ దీన ॥

\- - -